# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 108 శుక్రవారం 23-01-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ జనవరి 21 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని కోదాడ పట్టణంలో కోదాడ పట్టణ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించడం, జరిగింది. ఈ కార్యక్రమం నందు కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్, మోటార్ వెహికల్ ఆర్టిసి డివిజన్ మేనేజర్, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరైవ్ అలైవ్ అని దీనిని పోలీస్ శాఖ తరపున విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## ఆంధ్రప్రభ నూతన క్యాలెండర్ ను జర్నలిస్ట్ రామకృష్ణ ఆధ్వర్యం లో ఆవిష్కరించిన పాలవరం సర్పంచ్



క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలారం జనవరి 21 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ అనంతగిరి మండల కేంద్రంలోని పాలారం గ్రామంలో ఆంధ్రప్రభ నూతన క్యాలెండర్ ను జర్నలిస్ట్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్టపల్లి నరేష్,ఉపసర్పంచ్ బెల్లంకొండ అంజయ్య,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య,అనంతగిరి సోషల్ మీడియా మట్టపల్లి నరేష్,కాంగ్రెస్ నాయకులు మట్టపల్లి శ్రీనివాస్, బెల్లంకొండ పరశురాములు,రాజా తదితరుల పాల్గొన్నారు

## లైసెన్స్ సర్వేయర్లు భూ సమస్యలకు స్థిరమైన పరిష్కారం చూపాలి.



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

క్రైం కౌంటర్ న్యూస్, జనవరి 21 ( జిల్లా బ్యూరో)

గ్రామాలలో భూమి కొలతల సమస్య తీర్చుటకు గాను వ్రాత పరీక్ష ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన మొదటి బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల 45 రోజుల శిక్షణకాలం పూర్తయిన సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశమునకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత శిక్షణ చేసుకున్న లైసెన్స్ సర్వేలు నూతన నైపుణ్యంతో భూభారతి, ధరణి , ఎల్ ఆర్ పి సమస్యలు ఉన్న భూములను సర్వే చేసి ఖచ్చితమైన నివేదిక అందించాలని, స్థిరమైన పరిష్కారం, ఖచ్చితమైన కొలతలు ఉండాలని ఆ విధంగా గ్రామాలలో తహసిల్దార్, జిపిఓ సహాయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మీ మీద రైతులకు అపార నమ్మకం కలిగేలా పనిచేయాలని, ప్రభుత్వం మీ మీద పెట్టుకున్నా నమ్మకాన్ని నిలబెట్టి సూర్యాపేట జిల్లాను భూమి రికార్డుల విషయంలో ముందు వరుసలో నిలబెడతారని సందర్భంగా కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశమునకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, మండల సర్వేయర్లు ఇతరులు హాజరయ్యారు.

# రేషన్ లబ్ధిదారులకు పండగ లాంటి వార్త..

# 5 రకాల సరుకులు





రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు శుభవార్త అందించింది. వచ్చే ఏడాది నుంచి సన్న బియ్యంతో పాటు ఐదు రకాల నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయనుంది. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన చేశారు. ఈ వానాకాలం సీజన్‌లో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణతో తెలంగాణ కొత్త రికార్డు సృష్టించిందని తెలిపారు. తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. వచ్చే ఏడాది నుంచి రేషన్ దుకాణాల ద్వారా కేవలం సన్న బియ్యం మాత్రమే కాకుండా.. సన్న బియ్యంతో పాటు ఐదు రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యవసాయ చరిత్రలో గత 25 ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ.. ఈ వానాకాలం సీజన్‌లో ఏకంగా 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి కొత్త రికార్డు సృష్టించామని మంత్రి ప్రకటించారు. గతంలో ఉన్న 70.20 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ప్రస్తుత ఖరీఫ్ సీజన్ అధిగమించిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు అనుకూల విధానాల వల్లే ఇది సాధ్యమైందని కొనియాడారు. సేకరించిన మొత్తం ధాన్యంలో 38.37 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలు ఉండటం విశేషమని, సాంబ మసూరి, తెలంగాణ మసూరి వంటి రకాలను పండించే రైతులకు మేలు జాతి విత్తనాలను ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం నూతన టెక్నాలజీని తీసుకురాబోతోందన్నారు. ప్రస్తుతం ఉన్న 29 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ప్రైవేటు భాగస్వామ్యంతో కొత్త గోదాములను నిర్మించనున్నారు. అలాగే తెలంగాణ నుంచి బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేసే మిల్లులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించనున్నట్లు మంత్రి తెలిపారు. అయితే, డిఫాల్టర్ మిల్లుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని వచ్చే యాసంగిలో అటువంటి మిల్లులకు ధాన్యం కేటాయించబోమని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 14.21 లక్షల మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి.. వారి ఖాతాల్లో రూ. 17,018 కోట్లను జమ చేసినట్లు మంత్రి వివరించారు. దీనికి అదనంగా సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాకు రూ. 500 బోనస్ చొప్పున ఇప్పటివరకు రూ. 1,425 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా.. నల్గొండ, కామారెడ్డి తర్వాతి స్థానాల్లో నిలిచాయన్నారు. సంక్రాంతి పండుగ వేళ రైతన్నల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ విజయమని మంత్రి పేర్కొన్నారు.

## డిమార్ట్ ఉద్యోగులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన.




క్రైం కౌంటర్ న్యూస్,

జనవరి 21 ( జిల్లా బ్యూరో)

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట పట్టణ పోలీసులు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డి మార్ట్ ఉద్యోగులకు, ఆటో డ్రైవర్లకు, ట్యాక్సి వాహనదారులకు రోడ్డు భద్రత, నియమనిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ, విధుల నిర్వహణ కోసం వచ్చే సిబ్బంది జాగ్రత్తగా గమ్యానికి చేరుకోవాలని రోడ్డు దాటే క్రమంలో నియమ నిబంధనలు పాటించాలని కోరారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం వీధిపాలవుతుందని అండ కోల్పోతుందని గుర్తు చేశారు. రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తామని వేగంగా వాహనాలు నడపమని హెల్మెట్ ధరిస్తామని పౌరుల బాధ్యతగా ఉంటామని ఉద్యోగులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సాయిరాం, శివతేజ, మహేందర్, మహిళా ఎస్సై నీలిమ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు పండించే కందులకు కనీసం మద్దతు ధర ఇవ్వాలి.



అదనపు జిల్లా కలెక్టర్ కె. సీతారామరావు.

క్రైం కౌంటర్ న్యూస్, జనవరి 21 ( జిల్లా బ్యూరో)

ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కందులకు కనీస మద్దతు ధర క్వింటా కు రూ. 8000 /- చెల్లించబడుతుందని అదనపు కలెక్టర్ కే సీతారామరావు తెలిపారు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మార్కెటింగ్, అగ్రికల్చర్, సహకార శాఖ అధికారులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని నిసీసీఫ్ ఉ జి ఓ ఐ మరియు తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ (టీజీ మార్కుఫెడ్) సంయుక్తంగా సూర్యాపేట జిల్లాలో కందులను కనీస మద్దతు ధరకు ( ఎం ఎస్ పి ) కొనుగోలు చేస్తున్నట్లు,ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలకు అనుగుణమైన కందులకు క్వింటాల్‌కు రూ. 8,000/- కనీస మద్దతు ధరగా నిర్ణయించబడిందని, సూర్యాపేట జిల్లాలో రైతులకు సౌకర్యంగా ఉండేందుకు త్వరలోనే వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసి ), సూర్యాపేట, వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసి ), తిరుమలగిరి లలో కొనుగోలు కేంద్రాలను సంబంధిత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ( పిఏసిఎస్ ) నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు పండించిన కందులను ఎఫ్ ఎ క్యూ ప్రమాణాలతో, ముఖ్యంగా తేమ శాతం 12% లోపు ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావలసిందిగా కోరారు. ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్ , మార్కుఫెడ్ ఎండీ జ్యోతి , జిల్లా మార్కెటింగ్ అధికారి శనాగేశ్వర శర్మ,సంబంధిత అధికారులు హాజరైనారు.

# ఫోన్ చేస్తే ఇంటికే పోలీస్.



- బాధితుల ఇంటివద్ద నుండే ఎఫ్.ఐ.ఆర్ నమోదు.
- బాధితులు పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.
- మహిళా పిర్యాదులపై వెంటనే బాధితుల వద్దకు మహిళా పోలీస్ సిబ్బంది వస్తారు.
- రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు నూతన కార్యాచరణను జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తాం.
- ఎస్సి, ఎస్టీ లకు, మహిళలకు, బాలలకు, దివ్యాంగులకు, భయాందోళనలతో ఉన్న వారికి ఎంతో ఉపయోగం.
- ఈరకమైన పోలీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.
- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

క్రైం కౌంటర్ న్యూస్, జనవరి 21 ( జిల్లా బ్యూరో)

ఫోన్ చేస్తే ఇంటికే పోలీసులు వచ్చి పిర్యాదులు స్వీకరించి కేసులు నందు చేసి భరోసా కల్పించడం కోసం సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుంది, పోలీస్ స్టేషన్ కు రాలేని ప్రత్యేక పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న బాధితుల నుండి సమాచారం అందుకున్న వెంటనే బాధితుల వద్దకు వెళ్ళి పిర్యాదు స్వీకరించి అక్కడి నుండే కేసు నమోదు చేసి బరోసా కల్పించాలని, పోలీసు సేవల్లో పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అమలులోకి తెచ్చిన నూతన ప్రణాళిక కార్యాచరణను రాష్ట్ర డిజిపి గారి ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపినారు. ఈ ప్రణాళిక ప్రకారం ముఖ్యంగా శారీరక దాడులు గురైయ్యే వారికి, ఎస్సి ఎస్టీ వర్గాల ప్రజలకు, బాలలకు, ర్యాగింగ్ కు గురయ్యే విద్యార్థులకు, వేధింపులకు గురయ్యే మహిళలకు, బాలలకు ఎంతో సహాయపడనుంది అన్నారు. దీని ప్రకారం అన్ని పోలీసు స్టేషన్ల సిబ్బందికి, అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది అని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది అన్నారు, ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితులు తమ ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పిస్తోంది, ఈ ప్రణాళిక మేరకు పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్నవారి ఇంటికే పోలీసులు వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తానని తెలిపినారు.

వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు లేదా భద్రతా కారణాల వల్ల బయటకు రాలేని బాధితులకు ఈరకమైన సేవలు ఉపయోగపడతాయని అన్నారు. ఫోన్ కాల్, ఆన్‌లైన్ అభ్యర్థన లేదా ఇతర మార్గాల ద్వారా సమాచారం అందగానే సంబంధిత పోలీస్ సిబ్బంది బాధితుల నివాసానికి చేరుకుని ఫిర్యాదు నమోదు చేస్తామని తెలిపినారు. ఈ విధానం ద్వారా ఫిర్యాదుల నమోదు ప్రక్రియ మరింత వేగవంతమవడంతో పాటు పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా శారీరక దాడులు, అట్రాసిటీ నిరోధక చట్టం కేసులు, బాల్య వివాహాలు, ర్యాగింగ్ నిరోధక చట్టం, మైనర్ వేదింపులు, గృహహింస వంటి కేసుల్లో బాధితులకు ఇది ఎంతో సహాయపడనుంది అన్నారు.

# కోదాడ డిపో కండక్టర్ లకు "అక్షర ప్రవీణ" సాహితీ ప్రతిభా పురస్కారాలు.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 21 ( జిల్లా బ్యూరో)

శ్రీ శ్రీ కళా వేదిక విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియం లో నిర్వహించిన సాహిత్య సమ్మేళనం లో "అక్షర ప్రవీణ "ప్రతిభా పురస్కారాలు కోదాడ డిపోలో కండక్టర్ లుగా పనిచేస్తున్న మాడ్గుల. జార్జ్, శివరాత్రి వెంకన్న,ఈ జంట కవులను' శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ అధ్యక్షులు డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణంగారు, జాతీయ ప్రధాన కార్యదర్శి డా.టి. పార్థసారథి గారు బిరుదు పత్రాలు, మేమేంటోలు, శాలువా లు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఒక వైపు ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగంలో కొనసాగుతూనే, ప్రవృత్తి అయిన కవితా, రచనా ప్రక్రియ లలో ప్రతిభకు సహకరిస్తున్న అధికారులకు, సహోద్యోగులకు, కుటుంబ సభ్యులకు వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఉపాధ్యాయులు శిక్షణ తరగతులు ద్వారా నైపుణ్యం పెంపొందించుకోవాలి.



- విద్యార్థులకు సాంకేతికతతో కూడిన విద్యను అందించాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

క్రైం కౌంటర్ న్యూస్, జనవరి 21 ( జిల్లా బ్యూరో)

ఉపాధ్యాయులు శిక్షణ తరగతుల ద్వారా నూతన సాంకేతికత నైపుణ్యం పెంపొందించుకొని విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎన్ ఐ ఈ పి ఏ. వారు నిర్వహిస్తున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఎంపవరింగ్ కేజీబీవీ వార్డెన్స్ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్స్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం వలన ఉపాధ్యాయులలో నూతన సాంకేతికత పెంపొందించుకొని విద్యార్థులకు సాంకేతిక విద్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా విద్య నేర్పించడం జరుగుతుందని, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులలో ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంటుందని,దీనికి కారణం ఉపాధ్యాయులు ఎక్కువ సమయం కేటాయించటం విద్యార్థులకు కూడ భోజనం వసతి కల్పించి ఎక్కువ సమయం ఉపాధ్యాయులతో మమేకం కావడం వలన ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉన్నదని, మీరు తీసుకున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ మరల స్కూల్ కి వెళ్ళిన తర్వాత మీ తోటి ఉపాధ్యాయులకు కూడ అందించాలని, రెసిడెన్షియల్ స్కూల్స్ ఇంకా పోటీపడి కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ఉండాలని విద్యార్థులకు సైన్స్, మాథ్స్ సబ్జెక్టులలో బోధన సామర్థ్యం ఇంకా పెంచాలని రెసిడెన్ స్కూల్లో చదివే ఎక్కువ శాతం మంది పిల్లలు గ్రామీణ ప్రాంతాల నుండి వేద విద్యార్థులే వస్తారు కాబట్టి వారికి ఉన్నతమైన చదువు అందించి గ్రూప్స్, మెయిన్స్, సివిల్స్ పరీక్షలకు పోటీపడే విధంగా తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. ఓ. అశోక్, నోడల్ ఆఫీసర్ జి. ఈ. సి. ఓ. పూలన్, మాస్టర్ ట్రైనర్స్ నిర్మల జ్యోతి, తవిటి నాయుడు, సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.

జారీ చేసిన వారు జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట.

# కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ



ములకలపల్లి రాములు

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ జనవరి 22 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ కోదాడ పట్టణంలో త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కోదాడ మున్సిపాలిటీ లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు తెలిపారు.బుధవారం స్థానిక కోదాడ పట్టణం సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం కర్ణకోటి నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశానికి హాజరై న ములకలపల్లి రాములు మాట్లాడుతూ ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో కలుపుకొని ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సిపిఎం బరి లో నిలుస్తుందని ఆయన తెలిపారు. పేదల కోసం పేద ప్రజల కోసం అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహించే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని వారన్నారు.ఈ యొక్క సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు మెదరమట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు వి నారాయణ, కోదాడ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, పట్టణ కమిటీ సభ్యులు కుక్కడపు నళిని, గొర్రె ముచ్చు మరియన్న,నక్క గోపి, పాప చారి,జంగపల్లి శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక లేక రోడ్డు ప్రక్కనే ఖననం



స్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేయాలని నాయీ బ్రాహ్మణులు వేడుకోలు

క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 22 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల

సూర్యాపేట జిల్లా,చిలుకూరు మండల కేంద్రం అయినటు వంటి చిలుకూరు గ్రామం లో దహన సంస్కారాలు స్థలం లేక రోడ్డు ప్రక్కనే దహనం చేయడం జరుగుతుంది. అని నాయిబ్రామ్మనులు , గ్రామ పంచాయితీ అధికారులను దహన సంస్కారాలు కొరకు స్థలం కేటాయించాలి అని కోరారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందచేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యడవల్లి పుల్లరావు



క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 21 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల.

సూర్యాపేట జిల్లా ,చిలుకూరు మండలము,చిలుకూరు గ్రామానికి చెందిన పెద్ది శేకర్ కు ఈ రోజు బుధవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ 25, 000 వేల రూపాయల చెక్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యడవల్లి పుల్లారావు మరియు చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య అందజేయడం జరిగింది.

# దళితుడైన కర్ల రాజేష్ లాకప్ డెత్ మీద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనం వీడాలి.



- చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డితో పాటు కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో పాల్గొన్న పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి.
- దళితుల ప్రాణాలను పోలీసులు తీస్తుంటే, ఆ పోలీసులను ప్రజా ప్రతినిధులు కాపాడడం సరి కాదు.
- అఖిలపక్షం నేతలు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 21 ( జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలోని దళిత వర్గానికి చెందిన కర్ల రాజేష్ పోలిసుల చిత్రహింసల వల్ల లాకప్ డెత్ కు గురై మరణించి రెండు నెలలు గడుస్తున్నా రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కనీసం నోరు విప్పకపోవడం విచారకరమని, ఇకనైనా మౌనం విడనాడి తక్షణమే స్పందించాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు.

కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసులపై మరియు ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి

ఏపూరి రాజు మాదిగ

ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి, అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " కర్ల రాజేష్ ను పోలీసులు చట్టవిరుద్ధంగా అదుపులోకి తీసుకుని తీవ్రంగా చిత్రహింసలు పెట్టడం వల్లనే చనిపోయాడనే విషయం ప్రజలందరికి తెలుసు. అయితే కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా ఎంఎల్ఏ పద్మావతి రెడ్డి గారు కాపాడుతున్నారని అన్నారు. పోలిసులు నమోదు చేసిన కేసులో ఏ 1 గా ఎస్ఐ సురేష్ రెడ్డి, ఏ 2 గా సిఐ ప్రతాపలింగం లను చేర్చారని , మరి ఏ 2 గా ఉన్న సీఐ ప్రతాప లింగంను సస్పెండ్ చేసినప్పుడు ఏ 1 గా ఉన్న ఎస్ఐ సురేష్ రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు.చట్టం అందరికీ సమానంగా పని చేయడం లేదని అన్నారు.రాజేష్ లాకప్ డెత్ లాంటి దారుణమైన సంఘటన మరెక్కడా జరగలేదని అన్నారు.అందువల్ల ఇలాంటి దారుణమైన సంఘటన ఇంకా ఎక్కడ కూడా జరగకుండా చూడాలనే ఉద్దేశంతో గత 55 రోజులుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని అన్నారు.సామాన్య పౌరులు నేరాలు చేస్తే శిక్షలు పడుతున్నప్పుడు,పోలీసులు నేరాలు చేస్తే శిక్షలు ఉండవా అని ప్రశ్నించారు.పోలిసులు ప్రతిరోజూ ఈ కేసులో సాక్ష్యాలను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో పోస్టుమార్టం రిపోర్ట్ నుండి మొదలుకొని కోదాడ నుండి వీడియో గ్రాఫర్ ను పెట్టుకునే వరకు అన్ని ప్రయత్నాలు చేశారని ఉన్నారు .ఇదంతా జరుగుతున్నా కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట ఎస్పీ నరసింహ చోద్యం చూసారని అన్నారు. రాజేష్ మీద ఏ పిర్యాదు లేకుండా చట్టవిరుద్ధమైన కస్టడీ జరిగిందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి కి, సూర్యాపేట ఎస్పీ నరసింహా కి డి ఎస్ ఆర్ ( డైలీ సిట్యువేషన్ రిపోర్ట్) ప్రకారం సమాచారం ఉన్నపటికీ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించారని అన్నారు. కావున డీఎస్పీ ఎస్పీలను రాజేష్ లాకప్ డెత్ కేసులో ఏ 3, ఏ4 గా చేర్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఈ సంఘటనలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.ఇకనైనా పోలీసుల మీద తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని కోరారు.ఫిబ్రవరి 5 న ఛలో కలెక్టరేట్ పిలుపునిస్తున్నామని, అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో

బిఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్,

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ రావు,

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, టీడీపీ రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి ప్రభాకర్,

ఏఐ ఎంఐఎం నుండి ఎస్.కె. రఫీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి

తెలంగాణ జాగృతి సంజీవ్ నాయక్. టిఆర్పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య బీఎస్పీ - గోపాల్ యాదవ్, కాంపాటి వీరస్వామి

సీపీఐ (మాస్ లైన్)- గొడ్డలి నరసయ్య, సీపీఐ ఎంల్ -న్యూడెమోక్రసీ- వి.

నరసింహారావు, ఉదయగిరి, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు ,

మాలమహానాడు - పిట్టల బ్యాగ్యమ్మ , మరియు వివిధ సంఘాల పార్టీల నాయకులు , కార్యకర్తలు పాల్గొని మద్దతు సంఘీభావం తెలిపారు

ఈ కార్యక్రమంలో

ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు


యలమర్తి రాము మాదిగ,

కొండపల్లి ఆంజనేయులు,

ఏపూరి సత్యరాజు, పిడమర్తి చిన్న వెంకట్రావు, కుడుముల శ్రీను, దుడ్డెల గోపి, పిడమర్తి పెద్ద వెంకట్రావు, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, గుడిపాటి కనకయ్య, లంజపల్లి శ్రీను, కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు కొండలు, బొడ్డు కుటుంబరావు, దాసరి రవి, పంది సాయి, కర్ల శివ, జోగు సైదులు, కుడుముల వేణు, కర్ల కమల్, తదితరులు పాల్గొన్నారు.



## అక్షర్ పటేల్‌కి గాయం, రాక్తం కారుతూనే గ్రౌండ్ నుంచి బయటకు..



నాగ్‌పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో టీమిండియాకు అక్షర్ పటేల్ గాయంతో ఎదురుదెబ్బ తగిలింది. అతని స్థానంలో రవి బిష్ణోయ్ వచ్చాడు. అభిషేక్ శర్మ 84, రింకూ సింగ్ 44 పరుగులతో భారత్ 238 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 190/7కే పరిమితమైంది. ఈ గాయం టీ20 వరల్డ్ కప్‌కు ఆందోళన కలిగిస్తోంది. వేలికి గాయమై రక్తంతో బయటకు వెళ్లిన అక్షర్ పటేల్ ఇంజ్యూరీపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. నాగ్‌పూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. కీలక ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తీవ్ర గాయ కారణంగా మైదానం విడిచిపెట్టాల్సి వచ్చింది. డారిల్ మిచెల్ కొట్టిన షాట్‌ను అక్షర్ తన బౌలింగ్‌లోనే క్యాచ్ పట్టేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో బంతి నేరుగా అతని ఎడమచేతి చూపుడువేలి చివరికి బలంగా తగిలింది. దెబ్బ తగిలిన వెంటనే వేలు నుంచి రక్తం రావడంతో అక్షర్ నొప్పితో బాధపడుతూ మైదానం బయటకు వెళ్లిపోయాడు. అతని స్థానంలో రవి బిష్ణోయ్ ఫీల్డింగ్‌కు వచ్చాడు. అక్షర్ ఓవర్‌లో మిగిలిన మూడు బంతులను అభిషేక్ శర్మ పూర్తి చేశాడు. టీ20 వరల్డ్ కప్ 2026కు అక్షర్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసిన నేపథ్యంలో ఈ గాయం టీమిండియాకు పెద్ద టెన్షన్‌గా మారింది. అయితే ఇప్పటివరకు బీసీసీఐ నుంచి అక్షర్ గాయంపై ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌తో పాటు, ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌కి అక్షర్ పటేల్ చాలా కీలకం. మరి ఇలాంటి పరిస్థితుల్లో అక్షర్ గాయంతో టీమిండియా డ్రస్సింగ్ రూమ్ కొంత ఆందోళనకు గురైంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. అభిషేక్ శర్మ మెరుపు ఇన్నింగ్స్‌తో స్టేడియాన్ని హోరెత్తించాడు. కేవలం 35 బంతుల్లో 84 పరుగులు చేసి భారత్ భారీ స్కోరు దిశగా దూసుకెళ్లేలా చేశాడు. ఐదు ఫోర్లు, ఎనిమిది సిక్సర్లతో బౌండరీల మోత మోగించాడు. చివర్లో రింకూ సింగ్ 20 బంతుల్లో 44 పరుగులు చేసి స్కోరును 230 దాటించాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 32, హార్దిక్ పాండ్యా 25 పరుగులతో కీలక భాగస్వామ్యం అందించారు. భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 238 పరుగులు చేసింది. 239 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే దెబ్బ తగిలింది. 52 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. అయితే గ్లెన్ ఫిలిప్స్ 40 బంతుల్లో 78 పరుగులు చేసి ఆశలు రగిలించాడు. మార్క్ ఛాప్‌మన్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పినా, ఇద్దరూ త్వరగా అవుట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపే మళ్లింది. చివరికి న్యూజిలాండ్ 20 ఓవర్లలో 190/7కే పరిమితమైంది. వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే చెరో రెండు వికెట్లు తీయగా, అర్షదీప్ సింగ్, హార్దిక్ పాండ్యా ఒక్కో వికెట్ పడగొట్టారు. నాగ్‌పూర్ వేదికగా జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో టీమిండియా సర్వతోముఖాంగ ప్రదర్శనతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసినప్పటికీ, వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ గాయం మాత్రం భారత శిబిరంలో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది; ముఖ్యంగా అభిషేక్ శర్మ తన మెరుపు బ్యాటింగ్‌తో కేవలం 35 బంతుల్లోనే 84 పరుగులు సాధించి కివీస్ బౌలర్లపై విరుచుకుపడగా, రింకూ సింగ్ చివర్లో 44 పరుగులతో మెరుపులు మెరిపించడంతో భారత్ 238 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది, అయితే బౌలింగ్ సమయంలో తన సొంత బౌలింగ్‌లోనే క్యాచ్ పట్టబోయి అక్షర్ వేలికి తీవ్రమైన గాయం కావడం మరియు రక్తం రావడంతో అతను మైదానాన్ని వీడటం వరల్డ్ కప్ సన్నాహకాలపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది. 239 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టులో గ్లెన్ ఫిలిప్స్ మినహా మిగిలిన వారు విఫలం కావడంతో ఆ జట్టు 190 పరుగులకే పరిమితమై ఓటమిని చవిచూసింది, కానీ ఇప్పుడు అందరి దృష్టి బీసీసీఐ ఇవ్వబోయే అక్షర్ పటేల్ హెల్త్ అప్‌డేట్‌పైనే ఉంది, ఎందుకంటే అతను జట్టులో కీలక ఆల్‌రౌండర్ మరియు వ్యూహకర్త కావడంతో అతని లభ్యత భారత వరల్డ్ కప్ అవకాశాలపై భారీ ప్రభావం చూపే అవకాశం ఉంది.



# న్యూజిలాండ్‌పై తుఫాన్ ఇన్నింగ్స్ తర్వాత అభిషేక్ పవర్‌ఫుల్ స్టేట్‌మెంట్



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో అభిషేక్ శర్మ మెరుపు ఇన్నింగ్స్‌తో భారత్‌కు ఘన విజయం. 35 బంతుల్లో 84 పరుగులు చేసి, తన ఆటతీరుపై, రిస్క్ తీసుకోనని, టైమింగ్‌పైనే ఆధారపడతానని చెప్పాడు. సూర్యకుమార్ యాదవ్ కూడా అభిషేక్ ప్రదర్శనను, అతని క్రమశిక్షణను ప్రశంసించాడు. జట్టు కాంబినేషన్ కూడా బాగా పనిచేస్తోందని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా 20 ఓవర్లలో 238 పరుగులు చేసి, 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత జట్టు ఘన విజయం సాధించడంలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కీలక పాత్ర పోషించాడు. నాగ్‌పూర్ వేదికగా బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో అభిషేక్ కేవలం 35 బంతుల్లోనే 84 పరుగులు చేసి స్టేడియంలో పరుగుల వరద పారించాడు. అభిషేక్ ఇన్నింగ్స్‌లో ఎనిమిది సిక్సులు, ఐదు ఫోర్లు ఉన్నాయి. ఈ దూకుడు ఇన్నింగ్స్‌తో భారత్ ఏకంగా 238 పరుగులు చేయగా, 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న అభిషేక్ శర్మ మాట్లాడుతూ తన ఆటను తాను ఎక్కువగా రిస్క్‌గా భావించనని స్పష్టం చేశాడు. తాను బలవంతంగా భారీ షాట్లు ఆడటాన్ని నమ్మనని, టైమింగ్‌తో పాటు సహజ ఇన్‌స్టింక్ట్‌ల మీదే ఆధారపడతానని చెప్పాడు. తాము మొదటి రోజు నుంచే ఒక స్పష్టమైన ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నామని అభిషేక్ తెలిపాడు. స్ట్రయిక్ రేట్ పెంచాలంటే ఉద్దేశం ఉండాలని, కానీ ప్రతి బంతిని కొట్టాలనే ఆలోచన తనది కాదని అన్నాడు. ప్రత్యర్థి జట్లకు తనపై ప్రత్యేక వ్యూహాలు ఉంటాయని, అందుకు తాను సిద్ధంగా ఉంటానని చెప్పాడు. నెట్స్‌లో చేసే ప్రాక్టీస్, బ్యాటింగ్ వీడియోలు చూసుకోవడం వల్ల బౌలర్లు తనకు ఎక్కడ బంతులు వేస్తారో అర్థమవుతుందని వివరించాడు. పవర్‌ప్లేలో పెద్ద షాట్లకు ప్రయత్నించడం కోసం తాను ప్రత్యేకంగా సాధన చేస్తానని, కానీ రేంజ్ హిట్టింగ్ మాత్రం చేయనని అభిషేక్ స్పష్టం చేశాడు. బంతిని గమనించి, పరిస్థితులకు అలవాటు పడటమే తన బలమని అన్నాడు. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా అభిషేక్ ప్రదర్శనపై ప్రశంసల వర్షం కురిపించాడు. మ్యాచ్‌లో మాత్రమే కాకుండా, మ్యాచ్‌కు బయట అతడు చేసే సన్నాహాలు కూడా ఫలితాల రూపంలో కనిపిస్తున్నాయని సూర్యకుమార్ పేర్కొన్నాడు. హోటల్‌లో ఉండే తీరు నుంచి టీమ్ బస్సులో ప్రవర్తన వరకు ప్రతీ చిన్న విషయం గ్రౌండ్‌పై ప్రతిబింబిస్తుందని అన్నాడు. మ్యాచ్ ఆరంభంలో భారత్ 25 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయినప్పటికీ, ఆ తర్వాత బ్యాటింగ్ యూనిట్ అద్భుతంగా స్పందించిందని కెప్టెన్ తెలిపాడు. 15వ ఓవర్ వరకూ మ్యాచ్‌ను తీసుకెళ్లి, ఆ తర్వాత ఒక్క క్షణం కూడా వెనక్కి తగ్గలేదని అన్నాడు. తేమ ప్రభావం ఉన్నప్పటికీ పెద్ద స్కోరు చేయడం జట్టుకు ప్లస్ అయ్యిందని చెప్పాడు. ఎనిమిది మంది బ్యాటర్లు, ముగ్గురు ప్రధాన బౌలర్లతో కూడిన కాంబినేషన్ బాగా పని చేస్తోందని సూర్యకుమార్ అభిప్రాయపడ్డాడు. అదే విధంగా కొనసాగితే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని అన్నాడు. తాను బ్యాటింగ్‌కు దిగినప్పుడు మంచి పరిస్థితి ఉందని, నెట్స్‌లో బాగా బ్యాటింగ్ చేస్తున్నాననే నమ్మకం తనకు ఉందని తెలిపాడు.నాగ్‌పూర్ వేదికగా జరిగిన ఈ పోరులో అభిషేక్ శర్మ సృష్టించిన సునామీ ఇన్నింగ్స్ భారత క్రికెట్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. కేవలం 35 బంతుల్లో 84 పరుగులు చేయడం ఒక ఎత్తైతే, ఆ ఇన్నింగ్స్‌లో అతను ప్రదర్శించిన టైమింగ్ మరియు క్లాస్ షాట్లు స్టేడియంలోని ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని అతను బాదిన సిక్సర్లు, అతని బ్యాటింగ్ పరిణతిని చాటిచెప్పాయి. 25 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి టీమిండియా పీకల్లోతు కష్టాల్లో ఉన్న తరుణంలో, అభిషేక్ ఏమాత్రం తడబడకుండా ఎదురుదాడికి దిగడం మ్యాచ్ గమనాన్నే మార్చేసింది. ఇది కేవలం పరుగుల వేట మాత్రమే కాదు, ప్రత్యర్థి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ఒక వ్యూహాత్మక దాడి. అభిషేక్ తన సక్సెస్ వెనుక ఉన్న రహస్యాన్ని వివరిస్తూ, తాను మైదానంలోకి వెళ్లేముందు బౌలర్ల బలహీనతలపై లోతైన అధ్యయనం చేస్తానని చెప్పడం అతని వృత్తిపరమైన నిబద్ధతకు నిదర్శనం. మరోవైపు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన మాటల్లో జట్టులోని క్రమశిక్షణ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడం గమనార్హం. కేవలం మైదానంలో ప్రదర్శన మాత్రమే కాకుండా, జట్టులోని ప్రతి ఒక్క సభ్యుడు హోటల్ గది నుంచి మైదానం వరకు ప్రదర్శించే ప్రవర్తన, వారి ఆటతీరుపై ప్రభావం చూపుతుందని సూర్య అభిప్రాయపడ్డాడు. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మను ఒక ఆదర్శవంతమైన యువ క్రికెటర్‌గా సూర్య అభివర్ణించాడు. భారత జట్టు అనుసరిస్తున్న ఎనిమిది మంది బ్యాటర్ల వ్యూహం, ఒత్తిడి సమయాల్లో లోయర్ ఆర్డర్‌కు భరోసానిస్తోంది. 238 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో భారత బౌలర్లు కూడా అద్భుతమైన సమన్వయాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా మంచు ప్రభావం ఉన్నప్పటికీ, లైన్ అండ్ లెంగ్త్ తప్పకుండా బౌలింగ్ చేసి కివీస్ బ్యాటర్లను కట్టడి చేశారు. 48 పరుగుల భారీ తేడాతో విజయం సాధించడం అంటే అది కేవలం ఒక విభాగం విజయం కాదు, బ్యాటింగ్, బౌలింగ్ మరియు ఫీల్డింగ్‌లో భారత్ చూపించిన సమష్టి కృషికి ఫలితం. న్యూజిలాండ్ వంటి పటిష్టమైన జట్టుపై ఈ స్థాయి విజయం సాధించడం వల్ల టీమిండియా సిరీస్‌లో మానసిక ఆధిక్యాన్ని పొందింది. భవిష్యత్తులో ఓపెనింగ్ స్థానం కోసం గట్టి పోటీ నెలకొన్న తరుణంలో, అభిషేక్ శర్మ ఇలాంటి భారీ ఇన్నింగ్స్‌తో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో రిస్క్ కంటే టెక్నిక్ ఎక్కువగా ఉండటం, అతను సుదీర్ఘ కాలం భారత జట్టుకు సేవలందిస్తాడనే నమ్మకాన్ని కలిగిస్తోంది. యువతరం ఆటగాళ్లు ఇంతటి బాధ్యతాయుతమైన ఆట తీరును ప్రదర్శించడం భారత క్రికెట్ భవిష్యత్తుకు శుభసూచకం. ఈ విజయంతో భారత్ కేవలం మ్యాచ్‌నే కాదు, ప్రపంచ క్రికెట్‌కు తాము సరికొత్త 'బ్రాండ్ ఆఫ్ క్రికెట్' ఆడుతున్నామని స్పష్టమైన సంకేతాలు పంపింది. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే దూకుడును కొనసాగిస్తూ, సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా జట్టు సిద్ధమవుతోంది.

# బంగ్లాదేశ్ ఔట్.. భారత్‌లో ఆడకూడదని సంచలన నిర్ణయం

మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ జరగనున్న వేళ.. బంగ్లాదేశ్ సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్‌లో ఆతిథ్యం ఇస్తున్న ఈ పొట్టి ప్రపంచకప్ ఆడకూడదని నిర్ణయించుకున్నట్లు ప్రకటించింది. వరల్డ్‌కప్‌లో తాము ఆడే మ్యాచ్‌లను భారత్‌లో కాకుండా.. శ్రీలంకలో నిర్వహించాలన్న విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించడంతో బంగ్లాదేశ్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ వరల్డ్‌కప్‌లో బంగ్లాదేశ్ తప్పుకుంటే.. ఆ స్థానంలో స్కాట్లాండ్ ఆడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్, బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫిబ్రవరి 7వ తేదీ నుంచి భారత్ వేదికగా ప్రారంభం కానున్న టీ20 క్రికెట్ ప్రపంచకప్ నుంచి తప్పుకుంటున్నట్లు బంగ్లాదేశ్ గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత్‌లో తమకు భద్రత లేదని.. అందుకే ఈ వరల్డ్‌కప్‌లో ఆడే తమ మ్యాచ్‌లను భారత్‌లో కాకుండా శ్రీలంకలో నిర్వహించాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు బంగ్లాదేశ్ విజ్ఞప్తి చేయగా.. దానికి ఐసీసీ అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే అసలు ప్రపంచకప్ ఆడకూడదని బంగ్లాదేశ్ నిర్ణయించుకుంది. ఇక ఐసీసీ ఇచ్చిన 24 గంటల గడువును బంగ్లాదేశ్ తోసిపుచ్చింది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ ఆటగాళ్లకు భారత్‌లో భద్రతా ముప్పు ఉందని ఆరోపిస్తూ.. తమ మ్యాచ్‌లను భారత్ నుంచి తరలించాలని ఐసీసీని ఇటీవల కోరింది. ముఖ్యంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను పంపించివేయడం వంటి పరిణామాలు తమ ఆందోళనను మరింత పెంచాయని పేర్కొంది. అయితే.. భారత్‌లో ఆటగాళ్లకు, అభిమానులకు ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేసిన ఐసీసీ.. మ్యాచ్ వేదికలను ఎట్టి పరిస్థితుల్లో మార్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పింది.

### బంగ్లాదేశ్ కీలక నిర్ణయం

ఐసీసీ నిర్ణయంపై బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బంగ్లా క్రికెటర్లు ప్రపంచకప్ కోసం ఎంతో కష్టపడ్డారని.. కానీ భారత్‌లో భద్రతాపరమైన ఆందోళనలు అలాగే ఉన్నాయని పేర్కొన్నారు. తమకు ఐసీసీ న్యాయం చేయాలని.. బంగ్లాదేశ్ ఆడే మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తాము ప్రపంచకప్ ఆడాలనుకుంటున్నామని.. కానీ భారత్‌లో మాత్రం అడుగుపెట్టమని.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం బుల్బుల్ తేల్చి చెప్పారు. తమను కాదని ఐసీసీ ముందుకు వెళ్తే అది వారి వైఫల్యమే అవుతుందని వ్యాఖ్యానించారు.

### ప్రత్యామ్నాయం ఎవరు?

ఐసీసీ నిబంధనల ప్రకారం.. బంగ్లాదేశ్‌కు 24 గంటల గడువు ఇచ్చింది. వారు భారత్‌కు వచ్చేందుకు అంగీకరించకపోతే.. వారి స్థానంలో ఇంకో జట్టును.. టీ20 వరల్డ్ కప్ ఆడేందుకు అనుమతించనుంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ తప్పుకుంటున్నట్లు ప్రకటించడంతో.. ఆ స్థానంలో స్కాట్లాండ్ జట్టును ప్రపంచకప్‌లోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టీ20 వరల్డ్ కప్ గ్రూప్ దశలో భాగంగా బంగ్లాదేశ్ జట్టు 3 మ్యాచ్‌లను కోల్‌కతాలో, ఒక మ్యాచ్‌ను ముంబైలో ఆడాల్సి ఉంది.






# మమితా బైజు బ్లాక్ కలర్ ఔట్‌ఫిట్‌లో క్యూట్ ఫోటోలు...!



మలయాళ కుట్టి, టాలీవుడ్ సెన్సేషన్ మమితా బైజు గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. 'ప్రేమలు' సినిమాతో కేవలం మలయాళంలోనే కాకుండా, తెలుగులో కూడా ఓ రేంజ్ క్రేజ్ సంపాదించుకుంది ఈ బ్యూటీ. ఈ సినిమాలో ఆమె పోషించిన 'రీను' పాత్ర కుర్రకారుకు కలల రాకుమారిగా మార్చేసింది. తాజాగా ఈ మలయాళ ముద్దుగుమ్మ సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో మమిత బ్లాక్ కలర్ ఔట్‌ఫిట్‌లో మెరిసిపోతూ కనిపించింది. నలుపు రంగు దుస్తుల్లో ఆమె సహజ సిద్ధమైన అందం, ఆ క్యూట్ నవ్వులు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ఈ ఫొటోలు పోస్ట్ చేసిన కొద్ది సేపటికే సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ముఖ్యంగా ఆమె సింప్లిసిటీ మరియు ఆమె ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ చూసి అభిమానులు "బ్లాక్ బ్యూటీ", "అప్సరసలా ఉంది" అంటూ రకరకాల కామెంట్లతో ముంచెత్తుతున్నారు. మమితా తన స్టైలిష్ లుక్స్‌తో ఎప్పుడూ ఫ్యాషన్ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటుంది. 2026లో కూడా ఆమె వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ముఖ్యంగా దళపతి విజయ్ సరసన 'జన నాయగన్' చిత్రంలో నటిస్తుండటం ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్. అలాగే సూర్యతో కలిసి ఓ సినిమాలో, మరికొన్ని మలయాళ చిత్రాల్లో నటిస్తూ తన సత్తా చాటుతోంది. నటిగా కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న వైవిధ్యమైన పాత్రలను ఎంపిక చేసుకుంటూ సౌత్ ఇండియాలో టాప్ హీరోయిన్ రేసులోకి దూసుకుపోతోంది. ఈ బ్లాక్ డ్రెస్ ఫోటో షూట్ ఆమె ఫాలోయింగ్‌ను మరింత పెంచిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఆమె తాజా లుక్ ఇన్‌స్టాగ్రామ్‌లో లైకుల వర్షం కురిపిస్తోంది. తన సహజత్వంతో, క్యూట్ హావభావాలతో మమితా బైజు మరోసారి నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. మమితా బైజు తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. నలుపు రంగు దుస్తుల్లో ఆమె కనబరిచిన సోయగం కేవలం ఫ్యాషన్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఒక ట్రెండ్‌గా మారుతోంది. ఈ ఫొటోల్లో ఆమె మేకప్ చాలా తక్కువగా ఉన్నప్పటికీ, సహజమైన గ్లోతో మెరిసిపోవడం గమనార్హం. సాధారణంగా వెండితెరపై గ్లామర్ ఒలకబోసే హీరోయిన్ల కంటే, మమితా వంటి సహజ సిద్ధమైన అందం ఉన్న నటీమణులకు సోషల్ మీడియాలో ఫాలోయింగ్ విపరీతంగా పెరుగుతోంది. ఆమె పోస్ట్ చేసిన నిమిషాల్లోనే లక్షల సంఖ్యలో లైకులు రావడం ఆమె క్రేజ్‌కు నిదర్శనం. యువత ఆమెను తమ స్మార్ట్‌ఫోన్ వాల్‌పేపర్‌లుగా సెట్ చేసుకుంటున్నారంటే ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి ఫోటోలోనూ ఆమె పలికించిన హావభావాలు, ఆ క్యూట్ స్మైల్ నెటిజన్ల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, మమితా తన కెరీర్ ప్లానింగ్‌లో చాలా స్పష్టంగా ఉంది. కేవలం పెద్ద సినిమాలు మాత్రమే కాకుండా, కథా బలమున్న చిన్న సినిమాలను కూడా ఎంచుకుంటూ తన మార్కెట్‌ను విస్తరించుకుంటోంది. 2026 నాటికి ఆమె తన నటనతో కోలీవుడ్ మరియు టాలీవుడ్‌లో టాప్ లీగ్ హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. ఈ బ్లాక్ ఔట్‌ఫిట్ ఫోటోలు ఆమె రాబోయే ప్రాజెక్టుల ప్రమోషన్‌కు కూడా మంచి ఊపునిచ్చాయి. ముఖ్యంగా యూత్ ఐకాన్‌గా ఎదిగిన మమితా, ఫ్యాషన్ బ్రాండ్లకు కూడా కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఆమె కట్టుబొట్టు, హెయిర్ స్టైల్ కూడా యువతులు ఫాలో అవుతున్నారు. సినిమా రంగంలో ఎంతమంది హీరోయిన్లు వచ్చినా, మమితాకు ఉన్న ఆ 'నేచురల్ లుక్' ఆమెను అందరి కంటే భిన్నంగా నిలబెడుతోంది. రాబోయే రోజుల్లో ఆమె మరిన్ని వైవిధ్యమైన పాత్రలతో మన ముందుకు రానుంది.

# రోషన్ మేక సరసన ఛాన్స్ కొట్టేసిన 'కన్నప్ప' బ్యూటీ..



'ఆసాకూడా' పాటతో ఒక్కసారిగా ఫేమ్ తెచ్చుకున్న ప్రీతి ముకుందన్'కు వరుస అవకాశాలు వస్తున్నాయి. శ్రీవిష్ణుతో ఓం భీమ్ బుష్ లో నటించిన ప్రీతి, ఆ తర్వాత కన్నప్పలో నెమలి పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ విజయాల అనంతరం ఆమెకు మరో మంచి ఛాన్స్ దక్కింది. దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించబోయే లవ్ స్టోరీలో హీరో రోషన్ మేక సరసన ప్రీతి నటించనుందని టాక్. ఈ సినిమా ఆమె కెరీర్‌లో కీలకంగా మారనుందని అంచనా. ఇండస్ట్రీలో అదృష్టం ఎవరిని ఎప్పుడు తలుపు తడుతుందో చెప్పడం కష్టం. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో ఒక చిన్న అవకాశం కూడా వారి కెరీర్‌ను పూర్తిగా మార్చేస్తుంది. అలాంటి అదృష్టమే అందాల భామ ప్రీతి ముకుందన్ను వరించింది. తమిళనాడులోని తిరుచ్చిలో జన్మించిన ప్రీతి మోడలింగ్, యాడ్ ఫిల్మ్స్ ద్వారా కెమెరా ముందుకు వచ్చింది. 2024లో 'ఓం భీమ్ బుష్'తో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ప్రీతి, అందం, అభినయంతో మంచి మార్కులే కొట్టేసింది. అయినా ఆ సినిమా తర్వాత ఆమెకు పెద్ద స్థాయిలో గుర్తింపు రాలేదు. అయితే తమిళంలో "ఆసాకూడా" అనే సాంగ్‌తో ప్రీతి ముకుందన్ పేరు సోషల్ మీడియాలో మారుమోగిపోయింది. ఆ తర్వాత మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన కన్నప్పలో నెమలి పాత్రలో ప్రీతి కనిపించింది. ఈ సినిమాలో ఆమె గ్లామర్, ట్రెడిషనల్ లుక్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా నెమలి పాత్రలో ఆమె అందాల విందు, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ క్యాస్ట్, విజువల్ గ్రాండియర్ మధ్య కూడా ప్రీతి తన పాత్రతో గుర్తుండిపోయేలా చేసింది. 'కన్నప్ప' తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా పైకి వెళ్లింది. 'కన్నప్ప' విజయం తర్వాత ప్రీతికి మంచి అవకాశాలు వస్తాయని అంతా భావించారు. అదే క్రమంలో ఆమెకు మరో ఆసక్తికరమైన ఛాన్స్ దక్కినట్లు ఫిల్మ్ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. 'హిట్' ఫ్రాంచైజీలతో పేరు తెచ్చుకున్న దర్శకుడు శైలేష్ కొలను ఈసారి యాక్షన్‌కు కాస్త బ్రేక్ ఇచ్చి, ఓ లవ్ స్టోరీ తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో హీరోగా రోషన్ మేక నటించబోతున్నాడు. 'ఛాంపియన్' సినిమాతో నటుడిగా మంచి ప్రశంసలు అందుకున్న రోషన్, లవ్ స్టోరీలకు పర్ఫెక్ట్ ఫేస్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. తండ్రి శ్రీకాంత్‌లా సహజమైన లవర్ బాయ్ ఇమేజ్ అతనికి కలిసొస్తుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ లవ్ స్టోరీలో రోషన్ సరసన ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా ఫైనల్ అయినట్లు సమాచారం. వీరిద్దరి జోడీ బాగుంటుందని, కెమిస్ట్రీ కూడా బాగా వర్క్ అవుతుందని మేకర్స్ నమ్మకం. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను నిర్మించనుండగా, ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఇది ప్రీతికి మూడో తెలుగు సినిమా కావడం విశేషం. 'ఓం భీమ్ బుష్', 'కన్నప్ప' తర్వాత ఈ ప్రాజెక్ట్ ఆమె కెరీర్‌కు కీలకంగా మారుతుందని అంచనా. తమిళనాడులోని తిరుచ్చిలో జన్మించి మోడలింగ్ మరియు ప్రకటనల ద్వారా కెరీర్ ప్రారంభించిన ప్రీతి ముకుందన్, 2024లో 'ఓం భీమ్ బుష్' చిత్రంతో టాలీవుడ్‌కు పరిచయమై తనదైన అందం, అభినయంతో ఆకట్టుకున్నప్పటికీ, ఆమెకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది మాత్రం సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించిన 'ఆసాకూడా' ఆల్బమ్ సాంగ్ మాత్రమే. ఆ తర్వాత మంచు విష్ణు భారీ బడ్జెట్ చిత్రం 'కన్నప్ప'లో 'నెమలి' అనే కీలక పాత్రలో గ్లామర్ మరియు ట్రెడిషనల్ లుక్‌తో మెప్పించి అందరి దృష్టిని ఆకర్షించిన ఈ భామ, ఇప్పుడు వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. తాజాగా 'హిట్' చిత్రాల దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించబోయే ఒక స్వచ్ఛమైన ప్రేమకథలో హీరో రోషన్ మేక సరసన కథానాయికగా ప్రీతి ఎంపికైనట్లు సమాచారం. సితార ఎంటర్టైన్మెంట్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రీతి కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌గా మారుతుందని, ముఖ్యంగా లవర్ బాయ్ ఇమేజ్ ఉన్న రోషన్ మేకతో ఆమె కెమిస్ట్రీ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# వెంకటేష్ రెమ్యునరేషన్‌పై చిరంజీవి కుమార్తె కామెంట్స్ వైరల్



మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ కలిసి నటించిన సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఇందులో చిరు – వెంకీ మధ్య వచ్చే సన్నివేశాలను ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఇక ఈ మూవీ కోసం వెంకీ ఎంత రెమ్యునరేషన్ తీసుకున్నారనే దానిపై సోషల్ మీడియాలో చాలా వార్తలు ప్రచారంలో ఉన్నాయి. తాజాగా దీనిపై మెగా డాటర్ సుష్మిత స్పందించారు. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ తొలిసారిగా కలిసి నటించిన సినిమా ' మన శంకర వరప్రసాద్ గారు '. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. షైన్ స్క్రీన్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైమెంట్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ మూవీని నిర్మించారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సక్సెస్ ఫుల్ గా సెకండ్ వీక్ లో అడుగుపెట్టింది. సినిమా విజయానికి వెంకీ పాత్ర కూడా ఒక కారణమైంది. అయితే తాజాగా వెంకటేష్ రెమ్యునరేషన్‌పై నిర్మాత సుష్మిత స్పందించారు. 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీలో కర్ణాటక నుంచి వచ్చే వెంకీ గౌడ అనే పాత్రను వెంకటేష్ పోషించారు. సినిమా చివర్లో వచ్చే ఈ క్యారెక్టర్ థియేటర్లలో నవ్వులు పూయిస్తోంది. చిరు – వెంకీ కాంబోలో వచ్చే సన్నివేశాలు, పాటను అభిమానులు విపరీతంగా ఎంజాయ్ చేస్తున్నారు. 20 నిమిషాల నిడివి ఉండే పాత్ర కోసం వెంకటేష్ భారీగా పారితోషికం తీసుకున్నారని సోషల్ మీడియాలో అనేక వార్తలు ప్రచారంలో ఉన్నాయి. లేటెస్టుగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుష్మిత కొణిదెల.. ఇదే విషయంపై మాట్లాడారు. " వెంకటేష్ రెమ్యునరేషన్ విషయంలో పెద్దగా డిబేట్ ఏం జరగలేదు. ఆయనకు ఎంత ఇచ్చినా దానికి పూర్తి న్యాయం చేశారు. ఆయన ప్రెజెన్స్ అనేది ఈ సినిమాకి బిగ్ వాల్యూ తీసుకొచ్చింది. ఆయనకు ఎంత రెమ్యునరేషన్ ఇవ్వాలన్నా మాకు ఆనందమే. చివర్లో వెంకీ గౌడ పాత్ర వచ్చిన తర్వాత సినిమా పీక్ లెవెల్ కి వెళ్లిపోయింది. వ్యక్తిగతంగానూ ఆయన చాలా పాజిటివ్‌గా ఉంటారు. జెన్యూన్ పర్సన్" అని సుష్మిత అన్నారు. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో చిరంజీవి – వెంకటేష్ ఇద్దరూ ఫ్రెండ్స్ లా యాక్ట్ చేశారని, వాళ్లిద్దరూ సెట్స్ లో ఉంటే చాలా సందడిగా ఉండేదని తెలిపారు. తమ కాంబోలో ఫుల్ లెన్త్ సినిమా ప్లాన్ చేయమని అనిల్ రావిపూడికి చిరంజీవి, వెంకటేష్ ఓపెన్ ఆఫర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వాళ్లిద్దరి కాంబోలో మల్టీస్టారర్ చేసే అవకాశం వస్తే తానెంతో లక్కీగా భావిస్తానని సుష్మిత కొణిదెల అన్నారు. హీరో హీరోయిన్లను హిట్ కాంబినేషన్ అనేవారని, కానీ ఇప్పుడు చిరు – వెంకీ హిట్ కాంబినేషన్‌గా మారిపోయారని పేర్కొన్నారు. వీరిద్దరూ ఒకే సినిమాలో ఉండటం బిగ్ బూస్ట్ అని, ఒకవేళ వారితో ఫుల్ లెన్త్ సినిమా చేసే ఛాన్స్ వస్తే నిజంగా లక్కీ అని సుష్మిత అన్నారు.సినిమా విడుదలై రెండు వారాలు గడుస్తున్నా బాక్సాఫీస్ వద్ద 'మన శంకర వరప్రసాద్ గారు' హవా ఏమాత్రం తగ్గడం లేదు, ముఖ్యంగా చిరంజీవి మరియు వెంకటేష్ మధ్య ఉన్న కెమిస్ట్రీని వెండితెరపై చూడటం అభిమానులకు ఒక కన్నులవిందుగా మారింది. సుష్మిత కొణిదెల తన ఇంటర్వ్యూలో చెప్పినట్లుగా, కేవలం 20 నిమిషాల నిడివి ఉన్నా వెంకటేష్ పోషించిన "వెంకీ గౌడ" పాత్ర సినిమా యొక్క గ్రాఫ్ ను ఒక్కసారిగా పెంచేసింది, దీనితో థియేటర్లలో ఈలలు, గోలలతో పండుగ వాతావరణం నెలకొంది. వెంకటేష్ రెమ్యునరేషన్ గురించి వస్తున్న వార్తలు పక్కన పెడితే, ఆయన షూటింగ్ సెట్‌లో చూపించిన అంకితభావం మరియు చిరంజీవితో ఆయనకున్న స్నేహం ప్రతి సీన్‌లోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అనిల్ రావిపూడి మార్క్ కామెడీకి తోడు, ఈ ఇద్దరు సీనియర్ స్టార్ల టైమింగ్ తోడవ్వడం సినిమాకి పెద్ద ప్లస్ అయింది. నిర్మాతగా సుష్మిత కూడా ఈ ప్రాజెక్ట్ పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు, చిరు మరియు వెంకీని ఒకే ఫ్రేమ్‌లో చూడటం తన కల అని, అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సంక్రాంతి సీజన్ లో వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఆడియన్స్ ను భారీగా ఆకట్టుకుంటోంది, ప్రతి ఫ్రేమ్ లోనూ రిచ్ నెస్ కనిపిస్తుండటంతో ప్రొడక్షన్ వాల్యూస్ పై కూడా ప్రశంసలు కురుస్తున్నాయి. కర్ణాటక స్లాంగ్ లో వెంకటేష్ చెప్పే డైలాగులు ఇప్పుడు సోషల్ మీడియాలో మీమ్స్ గా మారి వైరల్ అవుతున్నాయి, దీనివల్ల సినిమాకి మరింత పబ్లిసిటీ లభిస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో వీరిద్దరితో ఫుల్ లెన్త్ మల్టీస్టారర్ సినిమా చేసే అవకాశం వస్తే, దానికి స్క్రిప్ట్ సిద్ధం చేయమని దర్శకుడికి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. మెగా అభిమానులు మరియు వెంకీ ఫ్యాన్స్ ఇద్దరూ కలిసి ఈ సినిమా విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు, ఇది టాలీవుడ్‌లో ఒక హెల్తీ కాంపిటీషన్‌కు మరియు సరికొత్త మల్టీస్టారర్ ట్రెండ్‌కు నాంది పలికిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganannna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com